ప్రయాణం.. జర భద్రం

- ఘాట్‌రోడ్డులో జారిపడిన కొండచరియలు
- ఆందోళనలో వాహనచోదకులు
- కానరాని తొలగింపు చర్యలు


ఘాట్‌రోడ్డులో హెయిర్ పిన్ బెండ్-1 సమీపంలోని జారిపడిన కొండచరియలు

అనంతగిరి: మండలంలోని అనంతగిరి ఘాట్‌రోడ్డులోని వర్షాలకు కారణంగా పలుచోట్ల ప్రమాదకరంగా మారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రయాణాలు సాగిస్తున్నారు. ఇటవల కురిసిన భారీ వర్షాలు కారణంగా ఘాట్‌రోడ్డులోని రోడ్డుకు ఇరువైపులా కోతకు గురికావడంతో ఎదురుగా వచ్చేవాహనాలు తప్పించే క్రమంలోని గోతుల్లో వాహనాలు దిగుతూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే హెయిర్ పిన్‌బెండ్-1 సమీపంలోని రెండుచోట్ల రహదారిపైకి కొండచరియలు జారిపడి పడ్డాయి. భీసుపురం సమీపంలోని కొండచరియలు జారిపడి ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. దీంతో వాహనచోదకులు రాకపోకలకు భయపడుతున్నారు. రాత్రిళ్లు ప్రయాణం ప్రమాదకరంగా ఉందంటున్నారు. చీకట్లో కొండచరియలను గమనించక వాహనం ఢీకొంటే పెద్ద ప్రమాదం సంభవించే అవకాశముందని ఆందోళన చెందుతున్నారు. మలుపులు వద్ద కొండచరియలు జారిపడినా తొలగింపు చర్యలు చేపట్టలేదని చెబుతున్నారు. దీంతో పాటు ఘాట్‌రోడ్డులోని పలుచోట్ల రక్షణగోడలు కూలాయి, శిథిలదశలో ఉన్నాయి. ఈ మార్గంలో మలుపుల వద్ద వాహనం ఏ మాత్రం అదుపు తప్పినా లోయలోకి పడే ఆస్కారముందని చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఘాట్‌రోడ్డులో రక్షణ చర్యలు చేపట్టాలని వాహనచోదకులతో పాటు పలువురు కోరుతున్నారు.

క్లుప్తంగా

మట్టి విగ్రహాల పంపిణీ


గిరిజనులకు మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న అధ్యాపకుల బృందం

అరకులోయ రూరల్: మండలంలో కొత్తభల్లుగూడ పంచాయతీలో సిమిలిగూడ, గద్యగూడ గ్రామాల్లో అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భరత్‌కుమార్‌నాయక్ ఆదేశాల మేరకు అధ్యాపకుల బృందం శనివారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ పీవో విజయలక్ష్మి మాట్లాడుతూ ప్లాస్టిక్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాల వల్ల జలవనరులు కాలుష్యమవుతాయన్నారు. ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలు ఏర్పాటుచేసుకొని పూజించాలన్నారు. అధ్యాపకులు నాగబాబు, అనితకుమారి, రాజు, కామేశ్వరారవు, రమణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల శ్రమదానం.. గోతుల పూడ్చివేత


అడ్డతీగల-వేటమామిడి మధ్య గోతులను పూడ్చుతున్న సీఐ రాంబాబు, ఎస్ఐ అప్పలరాజు

అడ్డతీగల: నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే అడ్డతీగల-రంపచోడవరం రోడ్డులో కీలకమైన మలుపుల్లో గుంతలను అడ్డతీగల సీఐ వై.రాంబాబు ఆధ్వర్యంలో పోలీసులు శనివారం సిమెంట్ కాంక్రీటుతో పూడ్చిపెట్టారు. ఈ రహదారిలో మలుపుల్లో గుంతలు పడి వాహన ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా సమస్యను నివారించడానికి పోలీసులు ముందుకొచ్చారు. ఎస్ఐ అప్పలరాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

70 మందికి వైద్య పరీక్షలు


రోగిని పరీక్షిస్తున్న వైద్యులు

గంగవరం: మండలంలోని జడేరు గ్రామంలో రాజమహేంద్రవరం రామకృష్ణ మిషన్ సంచార వైద్యశాల ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. 70 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిక్షాకు, కార్యాలయ ప్రతినిధి స్వామి వేద విద్యానందజీ మహారాజ్ శిబిరాన్ని పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఏజెన్సీలోని గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తుమని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యులు రాయుడు, శ్రీనివాస్ రోగులకు వైద్య పరీక్షలు చేశారు. రామకృష్ణ మిషన్ మెడికల్ క్యాంప్ కో- ఆర్డినేటర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్య పరిష్కరించాలని ఆందోళన

- పోలీసుస్టేషన్ ఎదుట బైఠాయింపు


ఆందోళన చేస్తున్న లోగేలి గ్రామస్తులు

దుంబ్రిగుడ: సుమారు 22 ఏళ్ల నుంచి సాగు చేస్తున్న భూములను సాగర పంచాయతీ పొద్దగుడ గ్రామాలు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని లోగేలి గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. వీరంతా స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ఆందోళన చేశారు. అక్కడి నుంచి పోలీసుస్టేషన్ వెళ్లారు. స్టేషన్ ఎదుట బైఠాయించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూములను ఆక్రమించేందుకు మారణాయుధాలతో దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై రెవెన్యూ, పోలీసులు న్యాయం చేయాలని వారు కోరారు. దీనిపై ఎస్ఐ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ భూ సమస్యలపై తహసీల్దార్ నాగమ్మ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జెమ్మ, వైఎస్సార్‌సీపీ నేతలు సునీల్, బలరాం, సత్యనారాయణ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


రాజవొమ్మంగిలో కొత్త పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ అనంతబాబు

రాజవొమ్మంగి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శనివారం జరిగిన కార్యక్రమంలో నూతన పింఛన్లను ఎమ్మెల్సీ అనంతబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటికే పింఛన్ సొమ్ము అందజేస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకే సేవలందుతున్నాయన్నారు. ఏడు గ్రూపులకు ఆసరా చెక్కులు పంపిణీ చేయనున్నట్టు చెప్పారు. అనంతరం మండలంలోని చెరకుంపాలెంలో రూ.78లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, ఆర్‌బీకే, వెల్‌నెస్ సెంటర్ల భవనాలను, ఒట్టిగెడ్డ గ్రామంలో రూ.42లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్సీ అనంతబాబు ప్రారంభించారు. దోనెలపాలెం- గొబ్బిలమడుగు, రాజవొమ్మంగి-ప్పలరాజుపేట , రాజవొమ్మంగి- బూరుగపల్లి రోడ్డు పనులకు ఆయన భూమిపూజ చేసి, శిలాఫలకాలను ఆవిష్కరించి పనులను ప్రారంభించారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి, మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, పార్టీ కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, వైస్ ఎంపీపీలు సీహెచ్.చంద్రరాణి, జె.రాజేశ్వరి, ఎంపీటీసీలు గంగదుర్గ, సీహెచ్.లోవలక్ష్మి, కె.అచ్చియమ్మ, ఎం.సుబ్బారావు, ఎ.నిర్మలాదేవి, కో-ఆప్షన్ సభ్యుడు ఎ. కామేష్, సర్పంచ్‌లు డి.నాగేశ్వరరావు, కె.మురళీకృష్ణ, ఎస్.చంద్రుడు, ఎ.శుభలక్ష్మి, టి.ఆదిరాజు, ఎం.గణలక్ష్మి, సత్యవతి, బి.శుభలక్ష్మి, సీహెచ్.శివ, నాయకులు అప్పారావు, రవి, కుశరాజు, జాన్‌బాబు, దుర్గాప్రసాద్, చంద్రరావు, శాంతకుమారి, ఎంపీడీఓ యాదగిరీశ్వరరావు, డీటీ సత్యనారాయణ, గిరిజన సంక్షేమ శాఖ డీఈ గౌతమి, ఏపీఎం ఆదినారాయణరావు, ఎలక్ట్రిసిటీ ఏఈ సురేష్‌కుమార్, సీఐ బాజిలాల్, ఎస్ఐ రఘునాథరావు, గోపీ నరేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతాభివృద్ధికి కృషి

అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ


మాట్లాడుతున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

దుంబ్రిగుడ/హుకుంపేట: దుంబ్రిగుడ, హుకుంపేట మండలాల్లో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ శనివారం పర్యటించి, వైఎస్సార్‌సీపీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ గిరిజన ప్రాంతాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో విజయవంతంగా అమలు జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతీ ఒక్కరికి భవిష్యత్‌లో ఫలితం తప్పకుండా ఉంటుందన్నారు. నాయకులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. దుంబ్రిగుడలో నాయకులు శ్రీరాములు, వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, వైస్ సర్పంచ్ జగ్గునాయుడు, నాయకులు సూర్యరావు, సింహాచలం, దాసు, మండల కన్వీనర్ గణపతి తదితరులు పాల్గొన్నారు. హుకుంపేటలో వాణిజ్య విభాగ జిల్లా అధ్యక్షుడు ఒంటుబు శామ్యేల్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, ఎంపీటీసీ సభ్యులు భీమలింగేశ్వర రావు, మజ్జి హరి, సర్పంచ్ దేవుడమ్మ, చిట్టిబాబు, నాయకులు సూరయ్య, చిన్నబ్బి, మత్స్యలింగం, సదాశివరాజు, సింహాచలం, సుబ్బారావు, అనిల్, పద్మరావు, సోలోమాను పాల్గొన్నారు.

చవితి మండపాలకు అనుమతులు తప్పనిసరి


దేవీపట్నంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ నాగార్జున


అడ్డతీగలలో మాట్లాడుతున్న సీఐ రాంబాబు, ఎస్ఐ అప్పలరాజు

కొయ్యూరు: జిల్లాలో వినాయక చవితి ఉత్సవాల్లో మండపాల ఏర్పాటుకు పోలీసు శాఖ నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాలని సీఐలు, ఎస్ఐలు ప్రకటనల్లో తెలిపారు. పలు ప్రాంతాల్లో వినాయక ఉత్సవ కమిటీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కొయ్యూరు ఎస్ఐ రాజారావు మాట్లాడుతూ చవితి ఉత్సవాల్లో మండపాల్లో సౌండ్ సిస్టమ్ ఏర్పాటకు చింతపల్లి ఏఎస్పీ నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు సచివాలయాల్లో చలానా చెల్లించి, అనుమతి పత్రాన్ని పొందాలన్నారు. అదే విధంగా నిమజ్జనం కార్యక్రమంలో పోలీసు శాఖ నిబంధనలను పాటించాలన్నారు. ఎలాంటి వివాదాలు లేకుండా చవితి పండగ జరుపుకోవాలని సూచించారు

దేవీపట్నం: స్థానిక పోలీసుస్టేషన్ వద్ద మండల కేంద్రంలోని వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులతో ఎస్ఐ నాగార్జున శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా వ్యవహరిస్తూ మండపాల వద్ద అర్ధరాత్రి వరకూ డీజె సౌండ్స్ పెట్టొద్దని, అశ్లీల నృత్యాలు ప్రదర్శించొద్దని, జూదక్రీడలు నిర్వహించకూడదని సూచించారు. మండపాల వద్ద దీపారాధనలో జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా గణేష్ నిమజ్జనం సమయంలో చిన్న పిల్లలు లేకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. కాలువలు, చెరువులు వద్ద అప్రమత్తంగా ఉండి కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.పోలీస్ వారి సూచనలు పాటిస్తూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

చింతూరు: మండలంలో వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా నిర్వహించే వేదికలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని చింతూరు ఎస్ఐ శ్రీనివాసరావు శనివారం తెలిపారు. మండపాలు, విగ్రహాల ప్రతిష్టపై సంబంధిత నిర్వాహకులు అనుమతులు తీసుకున్న అనంతరం ఏర్పాటు చేయాలని, పూజలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.

అడ్డతీగల: వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని అడ్డతీగల సిఐ వై.రాంబాబు అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం నిర్వహించిన పలు అంశాలపై మాట్లాడారు. మైక్ ఏర్పాటుతో పాటు మండపం నిర్మాణం వంటి వాటికి అనుమతి అవసరం అన్నారు.అలాగే ఉత్సవాలు నిర్వహణ అనంతరం నిమజ్జనం కార్యక్రమంలో తగిన జాగ్రత్తలను ఉత్సవ కమిటీ తీసుకోవాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో తొమ్మిది రోజులు ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఆయన చెప్పారు.

ప్రజారోగ్య పరిరక్షణకే జగనన్న ఆరోగ్య సురక్ష


జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను పరిశీలిస్తున్న ఏడీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాశం

గంగవరం : ప్రజారోగ్య పరిరక్షణ కోసమే ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని రంపచోడవరం ఏడీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాశం అన్నారు. ఆయన మండలంలో శనివారం పర్యటించి జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. స్థానికుల ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. వైద్య సిబ్బంది ఆశ వర్కర్లకు చేయాల్సిన విధులను వారికి వివరించారు. కార్యక్రమంలో భాగంగా తొలిత స్థానిక పీహెచ్‌సీని ఏడీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాశం సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు. ఓపీ వివరాలు, ప్రసవాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్‌ను పరిశీలించి రక్త నమూనాలు, ఇతరత్రా పరీక్షల వివరాలు, మందుల స్టాక్‌పై ఆరా తీశారు. మలేరియా, డెంగ్యూ కేసులు, ఇతరాలను గురించిన అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో వార్డులు, డెలివరీ రూమ్‌లను సందర్శించారు. ఆస్పత్రి పరిసరాల పరిశుభ్రతపై పలు సూచనలిచ్చారు. ఆయన వెంట వైద్యాధికారి భావన, సిబ్బంది ఉన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి ఉమ మధులత

వై.రామవరం: మండలంలోని పి.యర్రగొండ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో వై.రామవరం పీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ రాహుల్ ఆదేశాల మేరకు వైద్యాధికారి పి.ఉమ మధులత విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ శ్రీపాద రామకృష్ణ అధ్యక్షతన శనివారం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ ఉమ మధులత మాట్లాడతు బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. ప్రతీ బాలిక మేజర్ అయ్యేదాక వివాహం చేసుకోకూడదన్నారు. బాల్యవివాహాలకు తావివ్వవద్దన్నారు. బాల్య వివాహాలు వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఏ ఆత్మహత్యలకు తావివ్వవద్దన్నారు. విద్యార్థుల ఆరోగ్యాలపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఎటువంటి ఒత్తిళ్లకు గురికావద్దన్నారు. బాలికలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఏ సమస్య ఉన్నా నిర్భయంగా తమకు తెలియజేయమని, తాము అండగా ఉంటామని సూచించారు. మెరుగైన ర్యాంకులు సాధనపై సలహాలు సూచనలు ఇచ్చారు. సిబ్బంది పాల్గొన్నారు.

చవితి ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ


వినాయక చవితి ఉత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, మోటార్ యూనియన్ నేతలు

అరకులోయ రూరల్: మండల కేంద్రంలోని అంబేడ్కర్ జంక్షన్‌లో ఈ నెల 18న వాయుపుత్ర మోటార్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి వేడుకల్లో భాగంగా శనివారం క్యాంపు కార్యలయంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చేతుల మీదుగా ఉత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ మోటార్ యూనియన్ నిర్వహిస్తున్న చవితి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఐదు రోజులపాటు నిర్వహించనున్న వేడుకల్లో 20న అన్నసమారాధన, ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాఉ, 21న ప్రత్యేక కళా ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి తరలిరావాలని కోరారు. వాయుపుత్ర మోటార్ యూనియన్ అధ్యక్షుడు నాగార్జున, ఎంపీపీ ఉషారాణి, వైస్ ఎంపీపీ రామన్న, మండల కన్వీనర్ సంపత్‌కుమార్ యునియన్ నాయకులు సాంబ, మొహిద్దీన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

యువత వ్యవసాయంపై దృష్టి సారించాలి


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రమేష్, నేతలు

కొయ్యూరు: మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్ రైతులకు రుణాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు వ్యవసాయ రంగంపై దృష్టి సారించాలని సూచించారు. దేశంలో వ్యవసాయం ప్రధాన జీవనాధారమన్నారు. చాలాచోట్ల బాగా చదువుకున్న యువకులు వ్యవసాయంలో నూతన వరవడిని సృష్టించి లాభాలు అర్జిస్తున్నారన్నారు. మండలంలోని పీఏసీఎస్ పరిధిలో 20 మంది రైతులకు రూ.17లక్షల రుణాలు అందజేశారు. పీఏసీఎస్ అధ్యక్షుడు సుమర్ల సూరిబాబు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి గాడి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, మండల కన్వీనర్ సుధాకర్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగటి ముసిలినాయుడు, కంఠారం వైస్ సర్పంచ్ వనంబాబు, చిన్నారావు, సుబ్రహ్మణ్యం, సీఈవో సత్యనారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రత్నం మాస్టారు సేవలు మరువలేనివి


బహుమతులు అందిస్తున్న విద్యా సంస్థల అధినేత

రంపచోడవరం: ఏజెన్సీలో విద్యాభివృద్ధికి రత్నం మాస్టారు చేసిన సేవలు మరువలేనివని లెనోరా విద్యా సంస్థల అధినేతలు బర్రె జాన్‌రత్నం, ఇందిర జాన్‌రత్నం అన్నారు. విద్యా సంస్థల వ్యవస్థాపకులు దివంగత బర్రె రత్నం 82వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. అనాథలకు ఉచిత విద్యను అందించిన ఘనత మన్యం మాస్టారు రత్నం దని పలువురు కొనియాడారు. 1961లో ఏజెన్సీలో ఉపాధ్యాయుడిగా ప్రవేశించిన ఆయన విద్య, వైద్యాభివృద్ధికి ఎంతో కృషిచేసి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాన్నారు. ఆయన సేవలను ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణతో కూడిన చదువు కొనసాగించాలని జాన్‌రత్నం కోరారు.ఈ సందర్భంగా నిర్వహించిన ఆటలు, ప్రతిభ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈకార్యక్రమంలో విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యం


మల్లికార్జున్ నియామకంపై హర్షం వ్యక్తం చేస్తున్న పార్టీ శ్రేణులు

ముంచంగిపుట్టు: వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడిగా పాంగి మల్లికార్జున్‌ను అధిష్టానం నియమించడంపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు శనివారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీగా నియమించిన పాంగి మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రజల అండదండ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి పుష్కలంగా ఉందన్నారు.కష్టపడి పని చేసేవారికి ఎప్పుడూ పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడిగా తనను మరోసారి నియమించడం సంతోషంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు, వైస్ ఎంపీపీ భాగ్యవతి, ఎంపీటీసీలు సుబ్బలక్ష్మి, కమల, గణపతి, నేతలు గాసిరావు, సన్యాసిరావు, అర్జున్, తిరుపతి, మత్స్యలింగం, సురేష్, పితాంబర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రిడిటేషన్ దరఖాస్తుకు 25 వరకు గడువు

డీపీఆర్వో గోవిందరాజులు

పాడేరు రూరల్ : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల జారీకి దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 25 వరకు గడువు ఉందని జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పి. గోవిందరాజులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా తొలి విడతలో 120 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, ఆర్టీసీ బస్ పాసులు జారీ చేయడం జరిగిందన్నారు. రెండో విడతలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 25 వరకు గడువు ఉందన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు మరోసారి పరిశీలించుకొని సంబంధిత పెండింగ్ డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఫ్రీలాన్స్ జర్నలిస్టులు కూడా తమ అర్హతను బట్టి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని సంబంధి పత్రాలు, మూడు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో పాటు సెల్ఫ్ డిక్లరేషన్ పత్రాలను జత చేసి తమ కార్యాలయానికి అందజేయాలన్నారు. వీటిని పరిశీలించి కలెక్టర్ అధ్యక్షతన జరిగే జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. వచ్చేనెల మొదటి వారంలో కార్డులను జారీ చేస్తామన్నారు.

వర్కింగ్ జర్నలిస్టులకు హెల్త్ కార్డులు

జిల్లాలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం కోసం దరఖాస్తు చేసుకోవాలని డీపీఆర్వో గోవిందరాజులుకోరారు. రూ.1250లు ట్రెజరీ ద్వారా చెల్లిస్తే మిగిలిన రూ.1250లు ప్రభుత్వం తరఫున సమాచార శాఖ చెల్లిస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఓజోన్ పరిరక్షణ అందరి బాధ్యత


అరడకోటలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

అరకులోయ రూరల్/హుకుంపేట/పెదబయలు/చింతపల్లిరూరల్/చింతూరు: జిల్లాలో పలు ప్రాంతాల్లో ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలు, కళాశాలల్లో పలు కార్యక్రమాలు చేపట్టారు. ఓజోన్ పొర పరిరక్షణపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అరకులోయ, చింతపల్లి, చింతూరు ప్రభుత్వ కాలేజీలతో పాటు పెదబయలు, హుకుంపేటలోని ఆశ్రమ పాఠశాల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్లు భరత్‌కుమార్ నాయక్, శ్రీనివాసపాత్రుడు, డాక్టర్ రత్నమాణిక్యం, హెచ్‌ఎంలు శెట్టి పూర్ణచంద్రరావు, వేణుగోపాల్, బాలకృష్ణల,సువర్ణ రాజులు మాట్లాడుతూ ఓజోన్ పొర అనేది ఆక్సిజన్ యొక్క ప్రత్యేక రూపం అని దాన్ని రక్షించుకోనే బాధ్యత అందరిపై ఉందన్నారు. మొక్కలు నాటాలని సూచించారు. చెట్లు నరకివేతను అరికట్టాలని, అడవులను సంరక్షించాలన్నారు. కళాశాలలు, పాఠశాలల ప్రాంగణంలో మొక్కలు నాటారు. వైస్ ప్రిన్సిపాల్స్ చలపతిరావు, పుష్పరాజ్, వి.రమణ, శేఖర్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం


ఎటపాకలో ఆటల పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈవో రాజులు

ఎటపాక: క్రీడలు మానసిక వికాసానికి తోడ్పాటుని స్తాయని ఎంఈవో సరియం రాజులు అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక శనివారం నల్లకుంట ఆశ్రమ పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు అవసరమన్నారు. అనంతరం అండర్-14, 17 బాల బాలికలకు కబడ్డీ, ఖోఖో, షటిల్, బ్యాడ్మింటన్ తదితర పోటీలు నిర్వహించారు. హెచ్‌ఎం సీతారాములు, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణరావు, డిప్యూటీ వార్డెన్ నారాయణ, నాగిరెడ్డి, కన్నారావు తదితరులున్నారు.

ముంచంగిపుట్టు: స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల-1లో మండల స్థాయి ఆటల పోటీలను హెచ్‌ఎం మాణిక్యాలరావు, ఉపాధ్యాయులు శనివారం ప్రారంభించారు. హెచ్‌ఎం మాణిక్యాలరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఉపాధ్యాయులు, పీటీ, పీడీలు శ్రీను, మధు, భగత్‌రాం, ధనుంజయ్, అశోక్‌కుమారి, మోహన్ పాల్గొన్నారు.